18వ వసంతం
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,10 జనవరి 2025


# బన్సల్ క్లాసెస్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** బన్సల్ క్లాసెస్ విజయవాడ ఎడ్యుకేషనల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని బన్సల్ క్లాసెస్ విజయవాడ ఏజీఎం ఎస్.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ అనగా శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఏడు గంటల వరకు మూడు గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుందన్నారు. రామచంద్రపురం పట్టణ నందు సెయింట్ ఎన్.గ్లోరియా పాఠశాల నందు ఈ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.

బన్సల్ క్లాసెస్ విజయవాడ అసిస్టెంట్ జిఎం మురళీకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ నందు బైపీసీ మరియు ఎంపీసీ గ్రూపులలో చేరగోరువారికి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, ఈ టాలెంట్ టెస్ట్ ను నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బన్సల్ క్లాసెస్ విజయవాడ వారి కళాశాల నందు ఫీజు రాయితీ ఇవ్వనున్నామని తెలిపారు. రామచంద్రపురం, మండపేట, అనపర్తి తదితర ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని, రామచంద్రపురం పట్టణం, ద్రాక్షారామ తదితర ప్రాంత విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ విద్యా బోధన కలిగిన బన్సల్ క్లాసెస్ విజయవాడ నందు ఫీజు రాయితీ పొందవచ్చునని సూచించారు. ఈ పరీక్షలో పాల్గొనే విద్యార్థులు పదో తేదీ లోపు ఈ క్రింది నెంబర్లలో ఎన్రోల్ చేయించుకోగలరు. వివరాలకు 88975 30090, 99595 89366 సంప్రదించాలని ఆయన తెలిపారు.

# మహిళ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

## – ఐద్వా చింతూరు మండల కమిటీ



**చింతూరు,మేజర్‌న్యూస్ :** మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, చట్టాలు ఉన్నా అమలు శూన్యంగా ఉందని, మహిళా రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లం సుబ్బమ్మ, ముర్రం రంగమ్మ డిమాండ్ చేశారు. గురువారం ఏడుగురాళ్లపల్లిలో ఐద్వా మహిళా సంఘం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి సంబరాలు సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు, రంగోలి, మహిళా సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా విచ్చేసిన మహిళలకు రంగవల్లిలు, ముగ్గుల పోటీలను, తాడాట, కుర్చీ ఆట, బంతి ఆట నిర్వహించినారు. అనంతరం గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ ఉత్తమ ప్రదర్శన బహుమతులను అందించడం జరిగినది, అనంతరం జరిగిన మహిళా సదస్సులో మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లం సుబ్బమ్మ, ముురం రంగమ్మ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి అనాదిగా మహిళలపై దాడులు అఘాయిత్యాలు అత్యాచారాలు మాత్రం ఆగడం లేదని 90 ఏళ్ల ముసలి నుండి ఆరు నెలల పసికందు వరకు నిత్యం ఏదో ఒక ప్రదేశంలో అగత్యానికి గురవుతూనే ఉన్నారని, ఘటన జరిగిన సందర్భంలో మాత్రమే అధికారంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నిందితులను కఠినంగా శిక్షిస్తాం నేరాలను తగ్గిస్తాం అని రక్షణకు చట్టాలను రూపొందిస్తున్నాం అని ప్రచారానికి మాత్రమే పరిమితం అవుతున్నాయని మహిళలపై జరిగే దారుణాల కారణమైన మద్యం, డ్రగ్స్, అశ్లీలతను నియంత్రించాల్సినటువంటి ప్రభుత్వం యంత్రాంగం నామ్ కే వాస్తే మాత్రమే ఉందని చర్యలు మాత్రం శూన్యంగా ఉన్నాయని అందుకే ఈ ఘటనలు అధికం అవుతున్నాయని అన్నారు, ఎన్నికల సందర్భంగా మాత్రమే మద్యాన్ని దశలవారీగా నియంత్రిస్తాం అని ప్రకటన చేస్తున్నారు. కానీ పట్టణాల నుండి గ్రామాలు మారుమూల ప్రాంతాల వరకు విచ్చలవిడిగా ఏరులై పారుతుందని నియంత్రణలో యంత్రాంగం విఫలం అయిందని మహిళలపై దారుణాలు నియంత్రణ కోసం దిశ, నిర్భయ, పోక్స్, చట్టాలు ఉన్న అంతంత మాత్రంగానే ఉన్నాయని ఈ చట్టాలు పటిష్టంగా అమలు చేసి నియంత్రించడం మహిళలకు ఉన్నటువంటి హక్కులను రాజకీయ హక్కులను 33% రిజర్వేషన్ను పటిష్టంగా అమలు చేస్తే మహిళకు న్యాయం జరుగుతుందని, రానున్న రోజుల్లో మహిళలపై జరిగే దార్నాలపై మహిళలు ఐక్యంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా అన్నారు, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు కుటుంబంలోని 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు అందిస్తానని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, పొదుపు మహిళలను లక్షఅధికారులుగా తీర్చిదిద్దే కార్యక్రమం రూపొందిస్తామని ప్రకటనలకు మాత్రమే పరిమితం అయిందని, ఎన్నికల హామీని ప్రభుత్వం అమలులో జాప్యం తగదని, ఉచిత గ్యాస్ పథకం కూడా కొంతమందికి మాత్రమే వర్తించిందని, ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ బండ పంపిణీ చెయ్యాలని, డిపాజిట్ చేశాక అనేక కారణాలతో డబ్బులు తిరిగి రాక చాలామంది మహిళలు నష్టపోయారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ జయలక్ష్మి, యు నాగమణి, మాధవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రావులపాడు విద్యార్థికి ఎంఈఓ అభినందనలు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కోనసీమ క్రీడోత్సవాలలో భాగంగా మండల పరిధిలోను ఊబలంక హైస్కూల్ నందు జరిగిన పోటీలలో రావులపాడు పాఠశాల విద్యార్థి సిల్వర్ మెడల్ సాధించడం పట్ల స్థానిక ఎంఈఓ కుమార్, శ్రీనివాస్ రాజు లు అభినందించారు. జూనియర్ విభాగంలో మెడిసిన్ బాల్ పోటీలో గెడ్డం చరణ్ తేజ సెకండ్ ప్రైజ్ సిల్వర్ మెడల్ సాధించి జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికెట్ సాధించాడు.తద్వారా ఈనెల 24వ తేదీన అమలాపురంలో జరగనున్న జిల్లా పోటీలకు అర్హత సాధించాడు. గురువారం సర్టిఫికెట్‌ను కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఆటలు విద్యార్థులలో స్పోర్ట్స్‌మాన్ స్పిరిట్ నింపుతాయని, తద్వారామానసికంగా బలోపేతం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ సుర్రెడ్డి, ఉపాధ్యాయులు కె.వి. శేఖర్, రామారావు, ప్రసన్న రామకృష్ణ, దొర, సూర్యనారాయణ, ప్రసాద్, రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సేవాదృక్పథం కలిగి ఉండాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక ఏరియా హాస్పిటల్ రామచంద్రాపురం నందు మోడ్రన్ డిగ్రీ కాలేజీకి చెందిన ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఇన్ పేషెంట్ మరియు అవుట్ పేషెంట్ రోగులకు పండ్లు మరియు వేరుశనగ అచ్చులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి.మాణిక్యం, ఏ.శ్రీనివాస్, ఎన్. సుధాకర్, స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది మొదలగువారు పాల్గొనడం అయింది. ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావ్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థుల్లో సేవాదృక్పథం అలవాటు కావాలనే దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను రావు అభినందించారు.

## సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అనేది దూరం కాకుండా ఉండాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు విజయకేతనం అనే స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలనే సంకల్పంతో రానున్న పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులకు స్టడీ బుక్స్‌ను పంపిణీ చేయడం కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కంటమని రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, వార్డు కౌన్సిలర్ పాలూరి నీలిమ, ఎంఈఓ, ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభల ఉత్సవాలు శాంతియుతంగా జరగాలి





**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి ప్రభల ఉత్సవాలు సజీవుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్, డిఎస్పి వై.గోవిందరావు ఉత్సవ కమిటీలను కోరారు.కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సంక్రాంతి ప్రభల శాంతి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ప్రభల ఉత్సవ కమిటీ,గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలు చెందిన నాయకులు హాజరయ్యారు.ప్రతిష్ట కలిగిన కొత్తపేట ప్రభల ఉత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరిగేందుకుగాను అందరూ సహకరించాలని కోరుతూ సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా అధికారులు కోరారు.ఆరోజున ట్రాఫిక్ ను క్రమబద్ధకరించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.సమావేశానికి విచ్చేసిన ప్రతినిధులు చెప్పిన ముఖ్యమైన సలహాలను సూచనలను అమలుపరిచేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.సాంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని కొనసాగించేందుకు మీతో పాటు అధికారులు కృషి చేస్తారని అని తెలియజేశారు.మద్యం సేవించి,అతుత్సాహంతో వంద మందిలో ఒకరిద్దరూ అల్లరి మూకలు హద్దులు దాటి ప్రవర్తించడంతో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటాయని అటువంటివి జరగకుండా పోలీసులతో పాటు కమిటీ వారు కూడా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట తహశీల్దార్ వై.రాంబాబు,ఎంపిడివో నరేష్ కుమార్,రావులపాలెం రూరల్ సీ.ఐ సి.హెచ్ విద్యాసాగర్,కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బూసి జయలక్ష్మి, ముత్యాల బాబ్జి, ధరణాల రామకృష్ణ,త్సమా బాబు,చోడపనీడి భాస్కరరావు,ప్రభల ఉత్సవ కమిటీ పెద్దలు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంక్రాంతికి ప్రేక్షకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపేందుకు వచ్చేస్తున్న జీ తెలుగు..

### – సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం, కల్కి 2898 ఏడీ, సంక్రాంతి సంబరాలు ఫైర్& వైల్డ్ ఫైర్!




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రామాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈ జనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ & వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది మీ జీ తెలుగు..! కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్, గౌతమి, శ్రీలక్ష్మి, శివపార్వతి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో సందడిగా సాగింది. ఈ సంక్రాంతి సంబరాల్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని అందిస్తోంది జీ తెలుగు. పురాణాలు, సైన్స్ ఫిక్షన్, అదిరిపోయే విజువల్స్ మేళవించిన ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె వంటి నటుల అద్భుత నటన ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులను మెప్పించి బిగ్గెస్ట్ హిట్గా నిలిపింది. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు మరో అద్భుత అవకాశం కల్పిస్తోంది. కాంటెస్ట్ని నిర్వహిస్తోంది జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా వెబ్‌సైట్‌లో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చు. ఈ కాంటెస్ట్లో గెలిచిన మొదటి అయిదుగురు కల్కి 2 సెట్స్ సందర్శన, 100 మంది కల్కి థీమ్తో అదిరిపోయే బహుమతులు అందుకోవచ్చు.ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ కాంటెస్ట్లో పాల్గొనండి.! జీ తెలుగు సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ & వైల్డ్ ఫైర్ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారు. బేబీ సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య, యాంకర్ ప్రదీప్ మాచిరాజు, వందేమాతరం శ్రీనివాస్,సీనియర్ హీరోయిన్ రాధ, మన్మథుడు సినిమా ఫేమ్ అన్షు, దర్శకుడు, నటుడు ఎస్.జె.సూర్య హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి!

## సాంస్కృతి సంప్రదాయాలను పాటించాలి

### – జిల్లా టింబర్ డిపో అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా గురువారం విద్యార్థిని, విద్యార్థులకు సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టింబర్స్ డిపో అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతంశెట్టి కనికి రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయా లు, ఆచార వ్యవహారాలు, నీతి నియమాలు, విలువలు, కట్టుబాట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉన్నదని, ప్రకృతి, సాంప్రదాయ, సుఖ సంతోషాలకు,భోగభాగ్యాలకు ఈ సంక్రాంతి పండుగ ప్రతిరూపమని చెప్పినారు. విద్యార్థులు కష్టపడి మంచిగా చదివి, విలువలు కలిగి, సమాజానికి ఉపయోగపడే ఆదర్శవంతమైన వ్యక్తులుగా అభివృద్ధి చెందాలని చెప్పినారు. ఈ కార్యక్రమానికి హరిదాసులు విచ్చేసి మంచి మంచి కీర్తనలు, రామస్మరణలు, పాడినారు. విద్యార్థులు చక్కెర పొంగలి తయారుచేసి ఆనందాలతో అందరూ తినడం జరిగినది. తదనంతరం విద్యార్థులు భోగి మంట వేసి చుట్టూ తిరిగి సంతోషాలతో సంక్రాంతి పాటలు పాడినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు హరిబాబు, బిపియన్ రెడ్డి, చిన్నబాబు, రజిని, సుమలత, సుభాషిని, సోనీ, సిద్ధార్థ, రాజేంద్ర, శ్రీనివాస్, దుర్గాదేవి, సౌజన్య, యువరాజ్, సుందర్ రామిరెడ్డి, సుధారాణి, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.


## హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సిరులు కురిపించే సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని సుఖసంతోషాలతో సిరులు సంపదలతో తుల తూగాలని కొవ్వూరు హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ ఆంటోనీ అన్నారు. గురువారం కొవ్వూరు హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

పండగ విశిష్టతను తెలిపే విధంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నెల్సన్ అంటోనీ మాట్లాడుతూ సంక్రాంతి అంటే ప్రతి కుటుంబంలో కాంతులు విరజిల్లే పండుగ అని ప్రతి కుటుంబం ఆర్థిక వృద్ధిని కలిగి అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ అన్నారు.సాంస్కృతి సాంప్రదా యాలను రంగరించి సంక్రాంతి శోభ స్కూల్ నందు శోభాయ మానంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టుల భర్తీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ డివిజన్‌లో 5 ఐసిడిఎస్ ప్రాజెక్టులు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో అదనంగా మంజూరైన 39 ఆయా పోస్టులకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొత్తగా మంజూరైన 39 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఆయాలను కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి పోస్టులు భర్తీ చేసారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలో 5 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు అదనంగా 39 మంది ఆయాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 2 ఆయా పోస్టులకు 6 గురు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 16 ఆయా పోస్టులకు 39 మంది దరఖాస్తుదారులు, గంగవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 2 ఆయా పోస్టులకు 6 గురు దరఖాస్తుదారులు, రంపచోడవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 2 ఆయా పోస్టులకు 5 గురు దరఖాస్తుదారులు, మారేడుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 17 ఆయా పోస్టులకు 17 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మొత్తం 39 ఆయా పోస్టులకు 75 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 73 మంది ఇంటర్వ్యూలకు హాజరైయ్యారని, వారికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య కుమారి, రంపచోడవరం ఏడీఎం & హెచ్ఓ జి.శిరీష, ఐసిడిఎస్ సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మీ ప్రసన్న, దేవమణి పాల్గొన్నారు. ఆయాల ఎంపిక కమిటీ ద్వారా నిబంధనలు ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఎంపికైన ఆయా పోస్టులకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం త్వరలో సంబంధిత గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలుగా నియమించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు మండలం కాపవరం సమీపంలోని గోవర్ధనగిరి మెట్ట వద్ద రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం మోటార్ బైక్ ను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైవే పోలీసులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. మృతుడు గోపాలపురానికి చెందిన కే.వెంకటేశ్వరరావుగా గుర్తించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే సత్య ప్రభ..



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : పెద్దనాపల్లి గ్రామంలో ఉన్న అవంతి కంపెనీలో పని చేస్తూ, ఆకస్మిక మరణం చెందిన ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన జామి మహాలక్ష్మి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు.. ఏలూరులో బాధిత కుటుంబ సభ్యులను, మృతురాలి పిల్లలను కలిసి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లల చదువుకి కంపెనీ వారు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, మృతురాలి భర్తకి ఉద్యోగం కూడా ఇస్తానని కంపెనీ హామీ ఇచ్చింది. మృతురాలు కుటుంబానికి న్యాయం చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభను స్థానిక ఎన్డీఏ కూటమి సభ్యులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల చదువు కోసం అవంతి కంపెనీ వారిచ్చే నెలవారి ఆర్థిక సహాయమును వారి చదువులకే వినియోగించాలని కుటుంబ సభ్యులను సూచించారు. అవంతి కంపెనీ వారిచ్చిన 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును మహాలక్ష్మి పిల్లలకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులదే



చింతూరు,మేజర్‌న్యూస్: సంస్కృతి, సాంప్రదాయాలను, పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ యం బాలకృష్ణ అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, రమేష్,పెంటమ్మ,నాగరాజు,సుజాత, సుబ్బయ్య, రత్తయ్య, రాజు, భద్రయ్య, ప్రసాద్, శ్రీను, జయ, శ్రీరామ్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాల - మాదిగల మధ్య చిచ్చు రేపిన ఎస్సీ వర్గీకరణ

- 5 నెలలుగా నలిగిపోతున్న దళితులు
- సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్న మాలమహానాడు
- స్వాగతిస్తున్న ఎమ్మార్పీఎస్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని,ఇది ఎస్సి వర్గాల మధ్య అనైక్యతను సృష్టించిన మంద కృష్ణ సృష్టించారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఎస్సిలకు వ్యతిరేకమని 59 కులాలు ఈ తీర్పు వల్ల నష్టపోతాయాని, క్రిమిలేయర్ విధానాన్ని అమలు చెయ్యాలని చెప్పటం మాదిగలతో సహా ఎస్సిలకు అందరికి నష్టం అని,దేశం లో 22 శాతం ఎస్సి జనాభా ఉంటే కేవలం 15 శాతం మాత్రమే రిజర్వేషన్ లు కల్పిస్తున్నారని దానిని 22 శాతనికి పెంచాలని డిమాండ్.

దేశంలో అన్ని రాష్ట్రాల మాలలు వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నారు. ఎస్సీ బ్యాక్లాగ్ ఉద్యోగులు నింపాలని, సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే కచ్చితంగా ఖర్చు పెట్టాలనే డిమాండ్ లు మంద కృష్ణ లాంటి వ్యక్తులు అడగరు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రిజర్వేషన్ 15 శాతం ఉండగా ఇప్పుడు ఎస్సీ జనాభా భారిగా పెరిగింది.కాని 15% రిజర్వేషన్లు లు ఉన్నాం ఌ. పెంచాలని మంద కృష్ణ లాంటి వ్యక్తులు అడగరు. ఎస్సీలకు సమానంగా ఓసీలు 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు పొందు తున్నారు. అంటరానితనాన్ని అనుభవిస్తున్న ఎస్సీలు మరియు ఈ డబ్ల్యూ ఎస్ కోటా పొందుతున్న ఓసిలు పాలకులు దృష్టిలో ఒకటిగా ఉంది. దీన్ని బట్టి ఎస్సీలు సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేయునట్టుగా ఉంది ఎస్సీలు అంటరానితనం అనుభవిస్తు నేటికీ హిందూ దేవాలయాలు కు అనుమతి లేకుండా ఉన్నారు ఎస్సీ యువత



20 యేళ్ళు గా సరైన ఉద్యోగాలు ఉపాధి లేక కూలీలు గా ఉన్నారు. ఉన్న తొక్క లో రిజర్వేషన్లు విభజించి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేయడం ఎంతవరకు న్యాయమని దళిత మేధావులు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు కోర్టు జడ్జీలు పాలక ప్రభుత్వాలు మాలల మీద విషం కక్కి రాజ్యాంగం కు వ్యతిరేకంగా తప్పుడు తీర్పును ఇవ్వడం జరిగింది రాజ్యాంగం ఇచ్చిన 15% రిజర్వేషన్లను ఇప్పటికీ మాల, మాదిగల వారి ఉపకలాలు కలిపే రిజర్వేషన్లు పంచుకుంటున్నారు. ఎక్కడ మాలలకు 15% ఇవ్వడం లేదు. అయినా మందకృష్ణ ఈ రిజర్వేషన్లన్నీ మాలలు తీసుకుం టున్నారని తప్పుడు ప్రచారం చేస్తూ మాలల మీద విషం కక్కుతున్నారు. ఇప్పటివరకు అనుభవించిన రిజర్వేషన్ల మాలలతో పాటు మాదిగలు కూడా ఉన్నారన్న విషయం ఎమ్మార్పీఎస్ మర్చిపోతుంది. ఎస్సీ జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని వారికి విద్యా ఉపాధి రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పించాలని అడిగే నాయకులు ఎమ్మార్పీఎస్‌లో కరువు అవుతున్నారు. ఉన్న కొద్దిపాటి రిజర్వేషన్లను పంచాలని విభజించడం వలన దళితుల ఐక్యత పోతుంది అన్న విషయం వారు తెలుసుకోలేకపోతున్నారు. పాలకులు అగ్రవర్ణాలు పెత్తందారులు దళితులు ఐక్యంగా ఉండకూడదనే ఉద్దేశంతోటే వర్గీకరణ అనే అంశాన్ని తెరమీదకి తెచ్చారని దీన్ని బట్టి అర్థమవుతుంది. ఎస్సీలను విభజించాలని ఉద్దేశంతో మందకృష్ణ ముందుకు సాగుతున్నాడని భారత రిపబ్లిక్ అని పార్టీ అధ్యక్షులు కాన్సిరాం వంటి మహానాయకులు మందకృష్ణ ను దగ్గరకు రానివ్వలేదని విషయం దీనిని బట్టి అర్థమవుతుంది. ఎస్సీల వర్గీకరణ విషయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం అనుకూలంగా ఉండడంతో మాలలు ఓట్లు వేయలేదని ప్రశ్న తలెత్తుతుంది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు పలుకు తున్నట్లుగా దీన్ని బట్టి స్పష్టమవుతుంది దళితుల మధ్య ఉన్న ఐక్యతను వర్గీకరణ పేరుతో విభజించి వారిని రాజ్యాధికారం రానీయకుండా ఇటువంటి నాయకులు ప్రోత్సహిస్తున్నారని విషయం అర్థమవుతుంది దళిత సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ వారి పట్ల చిత్తశుద్ధి లేనట్లుగా దీన్ని బట్టి తెలుస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవడానికి ఆ రాష్ట్రాలు చేసుకోవచ్చని అనుమతి ఇవ్వడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజీవ్ రంజాన్ మిశ్ర ఏకసభ్య కమిషన్ నియమించగా ఆ కమిషన్ రెండు నెలలగా రాష్ట్రంలో వివిధ జిల్లాలు పర్యటించి దీనిపై గల అభ్యంతరాలను అనుకూలతలకు సంబంధించిన వినతి పత్రాల స్వీకరించే పనిలో ఉన్నది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు



**కొత్తపేట,మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ అదుపు తప్పి పాదచారుడిని,ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది.ఈ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా,మరో వ్యక్తికి గాయలైనట్టు కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పలివేల గ్రామానికి చెందిన పింద్రాళ్ల చిన్నయ్య కొబ్బరి కాయలతో నడుచుకుంటూ వెళ్తున్నాడు,అలాగే కొత్తపాలెంకు చెందిన కొప్పిశెట్టి వెంకట రమణ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వంతెన సమీపంలో చికెన్ షాప్ ఎదురుగా ట్రాక్టర్ అతి వేగంతో వచ్చి ఇరువురు ని ఢీకొంది.ఈ ప్రమాదంలో చిన్నయ్య(31) అక్కడికక్కడే మృతిచెందాడు.వెంకట రమణకు తీవ్ర గాయాలు అవడంతో స్థానిక ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడ నుండి కాకినాడకు తరలించారు.ఈ ఘటనపై మృతిని తండ్రి పింద్రాళ్ల పెద్ద పెద్దింట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చిన్న వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలి

- మానవ హక్కుల సంఘం అధ్యక్షులు అప్పలకొండ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట - పిఠాపురం రోడ్డులో ఇటీవల నిర్మించిన ఏలేరు చిన్న వంతెనకు అప్రోచ్ రోడ్డు పూర్తిగా శిబిరం కావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దానికి అప్రోచ్ నిర్మించాలని జిల్లా మానవ హక్కు సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, నాయకులు కుంచే నాని బాబు, ఏండీ వల్లి భాషలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ సామర్లకోట నుండి పిఠాపురం వైపు నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో చిన్న ఏలేరు వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిగా శిథిలమైందన్నారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప సుమారు రూ. 4 కోట్ల నిధులతో నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతు పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా ప్రమాదాలకు నిలయంగా చిన్న ఏలేరు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పటిష్టంగా నిర్మించాలని ఆయన కోరారు. ఈ ఇబ్బందిపై పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్పకు విన్నవించనున్నట్లు అప్పలకొండ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై మోపెడ్ ను ఆయిల్ ట్యాంకర్ లారీ వెనుక నుండి ఢీకొట్టిన సంఘటనలో వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాలు ప్రకారం సామర్లకోట నుండి ఎలక్ట్రికల్ బైక్ పై ఉండూరు ఇంటికి వెళుతున్న లక్మణరావు (64) ను రాజమండ్రి వైపు నుండి కాకినాడ వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పై కాకినాడ రోడ్డుకు మళ్ళే మలుపువద్ద వెనుక నుండి ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న వృద్ధుడు లక్షణరావు కాలుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ట్రాపిక్ పోలీసులు, స్థానికులు సహకారంతో గాయపడిన వ్యక్తిని ప్రథమ చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ ఎస్ఐ అడపా గారగా రావు సిబ్బందితో విధులు నిర్వర్తించారు.

## తిరుపతిలో తొక్కిసలాట ఘటన బాధాకరం

-జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తిరుపతి వైకుంఠ ఏకాదశి టికెట్ల కౌంటర్ వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరమని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల జారీ సమయంలో తొక్కిసలాట జరిగిన పలువురు ప్రాణాలు కోల్పోవడం, మరికొంత మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం మనస్సును ఎంతో కలిచి వేస్తుందన్నారు. తిరుపతి చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఇలాంటి ఘటన జరగడంతో యావత్తు దేశ వ్యాప్తంగా భక్తులంతా ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ హృదయ విదారక ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఈ ఘటన తెలియగానే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించారన్నారు.

## డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖులు అభినందనలు



**కాకినాడ,మేజర్‌న్యూస్:** అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు పుట్టినరోజు సందర్భంగా గురువారం కాకినాడ జిల్లా పి.ఎం.పి నాయకులు గాంధీనగర్ అరుణ హాస్పిటల్ నందు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేవీస్ ప్రసాద్, పి.ఎం.పి సీనియర్ నాయకులు కే.ఎస్. ఎన్.బాబు, కాకినాడ టౌన్ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు, సెక్రటరీ కే.శ్రీనివాసరావు, కాజులూరు మండల అధ్యక్షులు జె.వి.వి.సూర్య నారాయణమూర్తి, సెక్రటరీ ఆర్.వినాయక కుమార్, సీనియర్ నాయకులు కొమ్మన తాతారావు, వీరభద్ర రావు, ఉదయభాస్కర్ శాస్త్రి, రామారావు మొదలైన సభ్యులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. సీనియర్ నాయకులు కె.ఎస్.ఎన్.బాబు మాట్లాడుతూ డాక్టర్ శేషగిరిరావు మారుమూల పల్లె ప్రాంతాలలో మరియు గిరిజన ప్రాంతాలలో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు మరియు ఉచితంగా మందులు పంపిణీ చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచినారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యం కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కేవీస్ ప్రసాద్ మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి పిఎంపి అసోసియేషన్ ఎప్పుడు తోడుగా ఉంటుందని తెలియజేశారు.

## తప్పిపోయిన బాలుడిని తండ్రికి అప్పగించిన ఎస్సై మౌనిక



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : ఏలేశ్వరం హాస్టల్లో చందు చక్రధర్ ఆరవ తరగతి చదువుతున్నాడు.పండగ సెలవులకి కాత్రవులపల్లి కొత్త పేట ఇంటికి వచ్చాడు.ఇంట్లో కోపగించి బయటకు వచ్చేసీ,ఎన్టీఆర్ కాలనీ వద్ద అనుమానాస్పదంగా ఉన్న బాలుడిని చూసి పెద్దాపురం ఎస్ఐ మౌనిక స్టేషన్ తీసుకొచ్చి వారి తండ్రి శ్రీను సమాచారం అందజేసి వారికి అప్పగించారు.

## బాల బాలికల ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తెలుగువారి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి గురించి న్యూ సెంచరీ స్కూల్లో తమ విద్యార్థులకు సంక్రాంతి అంటే ఏమిటో తెలియజెప్పే విధంగా సంక్రాంతి గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, బొమ్మల కొలువు, గాలిపటాలు వంటి ప్రత్యేకతలతో పండుగను పిల్లలకు వాటి ప్రత్యేకతల గురించి తెలియజేస్తూ, అలాగే సంక్రాంతికి పిండివంటలు పెద్దలకు ఏ విధంగా గౌరవం ఇవ్వాలని చెప్పే వ్యాఖ్యలను శ్రద్ధగా వింటూ, స్కూల్ వారు ఏర్పాటు చేసిన భోగిమంటలు సంక్రాంతి ముగ్గులు వంటి వాటిని అన్ని శ్రద్ధగా తిలకించి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకొని తమ తల్లిదండ్రులతో ఆనందంగా గడిపారు.

స్కూలు యాజమాన్యం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కూడా ఆరగించి సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎం.రామలక్ష్మి వెంకట్, డాక్టర్ అడబాల అనుపమ, ప్రిన్సిపాల్ ఎస్.నీహారిక, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.


## మంచి మనసున్న మహనీయుడు కృత్తివెంటి పేర్రాజు పంతులు

- యోగా గురువు తొగరు మూర్తి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలోని కృతివెంటి పేర్రాజు పంతులు జయంతి వేడుకలను యోగ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తొగరుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పేర్రాజు పంతులు విగ్రహానికి యోగ వాకర్స్ పెద్దలు గొల్లపల్లి కృష్ణ పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆయన త్యాగాలను, ఆశయాలను ప్రతిఒక్కరు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి తొగరు మూర్తి మాట్లాడుతూ పేదరికం చదువుకి అడ్డు రాకూడదని 1906వ సంవత్సరంలో తన కష్టార్జితంతో, మేధస్సుతో సంపాదించిన 99 ఎకరాల భూమిని, రామచంద్రపురం పట్టణంలో విశాలమైన కళాశాలను నిర్మించి విద్యావ్యక్తికి, క్రీడల అభివృద్ధికి దానంగా ఇచ్చారు. 99 ఎకరాల భూమిలో వచ్చే ఆదాయంతో ఉద్యానవన కళాశాల, పశుసంవర్ధక కళాశాల, వ్యవసాయ కళాశాలలు పేర్రాజు పంతులు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం వారు నిర్మించి మహాదాతగా మానవులలో మహనీయుడిగా పేర్రాజు పంతులుని నిలిపారని తొగరు మూర్తి తెలిపారు. పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో వారి కళాశాలలో చదువుకున్న డాక్టర్ చెలికాని స్టాలిన్, డాక్టర్ రామారావు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తూ డాక్టర్‌గా సమాజ సేవ చేస్తున్నారు. స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, మోడరన్ కళాశాలల వ్యవస్థాపకులు డాక్టర్ లయన్ జి.వి.రావు, ఆర్టోస్ సాఫ్ట్ డ్రింక్స్ కంపెనీ అధినేత అడ్డూరి జగన్నాథరాజు వర్మ, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బి.వి పట్టాభిరామ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి వంటి విశిష్టమైన వ్యక్తులు పేర్రాజు పంతులు కళాశాలలో చదువుకున్న వారేనని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన దాత పేర్రాజు పంతులు అని తెలిపారు. వారి త్యాగాలను, స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను నెరవేరుస్తూ సమాజంలో ఉన్నత లక్ష్యాల వైపుకు చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు తొగరు మూర్తి పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పెంటపాటి అన్నవరం, అంకం శ్రీనివాస్, పామర్తి మధు, బలుసు శ్రీనివాస్ చౌదరి, శాఖా వీరన్న, వీరా శ్రీను, కూంద్రపు శ్రీనివాస్, పరసవేది బాబ్జి, మహమ్మద్ ఉన్నిసా బేగం, మహమ్మద్ షరీఫ్, అన్నంనీడి మల్లేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్, వర్ధినిడి సత్తప్ప నాయుడు, సాయిరాం, శీలం గోవిందు, చలపతి, ఎండోమెంట్స్ రవి, యోగా గురువులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఆదిత్య కలర్స్ యూత్ ఫెస్ట్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో కలర్స్ 2025 యువజనోత్సవాలు ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైనాయి.. మొదటి రోజు ఉదయం 9-30 గంటలకు ప్రారంభమైన కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జె.ఎన్.టి.యు.కె రెక్టార్ డా. కె.వి.రమణారావు, గౌరవ అతిథిగా ఐక్వద్రా ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఎల్.ఎల్.సి ఫౌండర్ అండ్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ మాచవోలు,పాల్గొనగా యూనివర్సిటీ ఉపకులపతి డా. ఎం.బి. శ్రీనివాస్, డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఎంతో అలరించాయిబీ. బెలూన్ లను ఎగరవేసి యువజన ఉత్సవాలు ప్రారంభించారు. విద్యార్థులచే ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, జెంట్‌వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్ వంటి వినోదభరిత వాతావరణంతో ఆదిత్య క్యాంపస్ అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. విద్యార్థులు వివిధ రకాల ఫ్యాషన్ డిజైన్‌లతో కూడిన వస్త్రధారణతో వారి చిరుదర హాసాలతో కలర్స్ నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా డా. సతీష్ రెడ్డి స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల విరామం తర్వాత ఆదిత్య కలర్స్ ఏర్పాటుచేయడం జరిగింది అని విద్యారుల ఉత్సాహం వారి కోరిక ప్రకారం ఇది ఏర్పాటు చేయక తప్పలేదు అని విద్యార్థుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని సినీ ప్రముఖుల సందడి ఆహ్లాదపరిచే లేజర్ షో విద్యారుల ఆటపాటలు ఈ కలర్స్ లో చోటు చేసుకున్నాయని సుమారు 50000 మందికి తగ్గకుండా పాల్గొంటారు అనే అంచనాలతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాట్లు సిసి కెమెరాలతో పర్యవేక్షణ రవాణా సౌకర్యాలు భోజనం వసతులు అన్ని సమకూర్చడం జరిగింది అని ప్రతి విభాగానికి టీమ్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్,గేమ్స్ సాంస్కృతిక విభాగాలలో పాల్గొనడానికి వివిధ కళాశాలల నుండి సుమారు 2000మంది విద్యార్థులు రిజిస్టర్ కావడం జరిగింది అని 67 కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని సతీష్ రెడ్డి తెలిపారు. మొదటి రోజు హీరో నిఖిల్ రెండవ రోజు కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్, మూడవరోజు కిరణ్ అబ్బవరం రానున్నట్లు తెలిపారు.

# సమన్వయంతో జవాబుదారీగా పనిచేయాలి

- సోకులగూడెంలో రెవెన్యూ సదస్సు




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** సమస్యలు పరిష్కారంలో అధికారులు, నాయకులు సమన్వయంతో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ సోకులగూడెంగ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలు, కొత్త రేషన్ కార్డులు కొరకు, పెన్షన్ల కొరకు,ఆధార్ పేర్లు మార్పిడి తదితర సమస్యలు మండలంలో ఇప్పటివరకు 815 దరఖాస్తులు రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజలు విన్నవించడం జరిగిందని తెలియజేసారు. కాగా గ్రామస్థాయిలో ఉండే సమస్యలు గ్రామస్థాయిలో పరిష్కరించి పంచాయతీ స్థాయిలో ఉండే సమస్యలు పంచాయితీ పరిధిలో పరిష్కరించి మండల స్థాయిలో ఉండే సమస్యలు మండలంలో పరిష్కరించాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లా స్థాయిలో సమస్యలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు నాయకులు ప్రజలకు జవాబుదారీగా నిలవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటిలెటర్ మీద ఉన్న రాష్ట్రాన్ని ఎన్డీఏ కూటమి ద్వారా సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపించి ప్రపంచ పటంలో అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ ఉండాలని ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు విషయంలో ప్రభుత్వం రాజీ పడదని ప్రతీ నెలా 1వ తేదీ ముందే పెన్షన్ ఇవ్వడం, రోడ్లపై గుంతలు పూడ్చడం, పంచాయతీలకు నిధులు సకాలంలో ఇవ్వడం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, మధ్యాహ్నం భోజన పథకం కాలేజీ విద్యార్థులకు అమలు చేయటం, పోలవరం నిర్వాసితులకు లబ్ది చేకూర్చడం, రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఎరువులు ఇవ్వడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతుందని కారం సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమరం పండు దొర, ఎంపీటీసీ న్రరి పాపారావు, పాలకవర్గ సభ్యులు కడబాల రామారావు, వలల లక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు నెరం వీరస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ యువజన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ పిఓ రవికుమార్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమం స్వామి వివేకానంద 163వ జన్మదినం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రామకృష్ణ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద జీవిత చరిత్ర మీద విద్యార్థులకు ఎగ్జామినేషన్ నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, వాలంటీర్స్‌కు ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కెజీ వెంకటేష్, విద్యార్థులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మేడిచర్ల బొజ్జిని పరామర్శించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో జనవరి 9వ తేదీ గురువారం మాజీ వైస్ సర్పంచి మేడిచర్ల బుజ్జి కుటుంబ సభ్యులను మంత్రి దుర్గేష్ పరామర్శించారు. మాజీ వైస్ సర్పంచ్ మేడిచర్ల భాస్కర సత్యనారాయణమూర్తి (బుజ్జి) తండ్రి మేడిచర్ల బాపన్న ఇటీవల మరణించిన సంగతి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ వెంట పెరవలి మండలానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో హరిదాసు

**- సాంప్రదాయాలను కొనసాగించలేక కళాకారులు అవస్థలు**



**కొత్తపేట,మేజర్ న్యూస్ :** ఆధునిక యుగంలో సాంప్రదాయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి.సాంప్రదాయాలను కొనసాగించలేక అవస్థలు పడుతున్నారు.తాత ముత్తాతల నుండి వస్తున్న ఆనవాయితీని హరిదాసులు కొనసాగించేందుకు ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు. అక్షయపాత్ర నెత్తిన పెట్టుకుని ఒక చేత్తో తంభూర చేతపట్టి మరో చేతితో చిడతలు వాయించుకుంటూ తన స్వర గానంతో సంకీర్తనలు పాడుకుంటూ వీధి వీధి తిరుగుతూ ప్రతి గుమ్మం వద్దకు వెళ్లి హరిదాసు కనిపించేవారు.హరిదాసు గానం వినగానే బయటకు వచ్చి తమకు తోచిన దానం ఇచ్చేవారు.ఇప్పుడు ఆ పద్ధతి పోయింది.మారిన ఆధునిక యుగంలో మోటారు వెహికల్ పై అక్షయపాత్ర అమర్చుకుని రికార్డింగ్ పాటలతో రయ్ రయ్ మంటూ హరిదాసు వస్తున్నారు.హరిదాసులో అప్పటికల కనిపించడం లేదని హరిదాసుతో మాటామంతి కలపగా పూర్వపు సాంప్రదాయాల మాదిరి కాలినడకన వీధి వీధికి తిరిగి ఇంటింటికి వెళ్ళటం చాలా కష్టతరంగా ఉందని హరిదాసు చెప్పారు.అప్పటికి ఇప్పటికీ గ్రామాలు పెద్దవి అయినాయి.వీధులు పెరిగాయి.జనం పెరిగారు.కాలినడకన తిరగడానికి మాకు ఓపికలు తగ్గాయి.శరీరం సహకరించడం లేదని అందువలన ఆధునిక పద్ధతులను అవలంబించి వస్తుందని హరిదాసు తెలిపారు.బలి చక్రవర్తి పరిపాలన కాలంలో వామన అవతారంలో కృష్ణ పరమాత్ముడు దానం కోసం బలి చక్రవర్తి ఇంటికి వస్తాడు.మూడు అడుగుల దానం కోరతాడు.దానవిచ్చే క్రమంలో బలి చక్రవర్తి బలైపోతాడు.దానానికి మెచ్చిన శ్రీకృష్ణ పరమాత్ముడు బలి చక్రవర్తిని వరం కోరుకోమనగా.. ధనుర్మాసం నెల అంతా పరిపాలన నాదై ఉండాలి.ఏ లోటు లేకుండా సిరి సంపదలతో భోగభాగ్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బలి చక్రవర్తి కోరతాడు.ఆ వరంలో భాగంగానే హరిదాసుల సంకీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు ఆటపాటలు భోగభాగ్యాలతో ధనుర్మాసం నెలంతా కొనసాగుతుంది.

ధనుర్మాసం ప్రారంభం కాగానే హరిదాసు రాకతో సంక్రాంతి సందడి నెలకొంటుందని హరిదాసు తెలిపారు.సంక్రాంతికి మొదటి అతిధిగా హరిదాసు విచ్చేస్తారు. హిందువుల పండగలలో ప్రత్యేకత కలిగిన పండగ సంక్రాంతి .పాడిపంటల సిరి సంపదలతో రంగురంగుల ముగ్గులు హరివిల్లులతో రకరకాల పిండి వంటలతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి విచ్చేస్తారు.కొత్త అల్లుళ్ల రాకతో సంక్రాంతి సందడి మరింత రెట్టింపు అవుతుంది.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సాంప్రదాయాలు కొనసాగాలని పలువురు కోరుతున్నారు.

## యువత క్రీడల పట్ల ఆశక్తి పెంచుకోవాలి

**- కౌడ ఛైర్మన్ తుమ్మల, డిఎస్పి శ్రీహరిరాజు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడల పట్ల ఆశక్తి పెంచుకోవాలని కౌడ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని మహారాణి కళాశాల నందు యవతీ యువకులకు రెండు రోజుల పాటు పోలీస్ శాఖ సిఐ క్రాంతికుమార్, ఎస్సై వి.మౌనికల ఆధ్వర్యంలో సాంప్రదాయ క్రీడలు వాలీబాల్, కబడ్డి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా కౌడ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజులు పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సాంప్రదాయ క్రీడలైన కబడ్డి, వాలీబాల్ పట్ల యువత మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, కూటమి నాయకులు, క్రీడాకారులు, పిఇటిలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ 104 వైద్య సేవలు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** యెంట్రుకోన గ్రామపంచాయతీ నందు గురువారం గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన గోడిలంక పిహెచ్‌సి డాక్టర్ శెట్టిబత్తుల సుమ వైద్య అధికారి ద్వారా ప్రభుత్వ 104 వైద్య బృందం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. అంగన్వాడి సెంటర్లో పసిపిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆహారము అలవాట్లు మీద తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణీలకు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోడిలంక పిహెచ్‌సి డాక్టర్ శెట్టిబత్తుల సుమ, అసిస్టెంట్ హెల్త్ డిపార్ట్మెంట్ మట్టపర్తి వెంకటేశ్వరరావు, సచివాలయం ఏఎన్ఎమ్ శాంతి, యుయల్‌హెచ్ పి.శిరీష, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది పెద్దిరాజు వేమలరావు పాల్గొన్నారు.

## త్యాగరాజు రామభక్తి అంశంపై ఆకట్టుకున్న ప్రవచనం



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా శ్రీ శారదా సంగీత కళాసమితి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఏడవరోజు గురువారం రోజున బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ వారిచే త్యాగరాజు రామభక్తి అను అంశంపై ఆయన వివరించిన ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. సబ్బెళ్ళ అమ్మిరెడ్డి ఎం.డి., అమ్మిరెడ్డి ఆయిల్స్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త ఆర్షధర్మోపన్యాస కేసరి, బ్రహ్మతత్వార్థనిధి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ "త్యాగరాజు-రామభక్తి" అనే అంశంపై మూడవ రోజు వారి ప్రసంగాన్ని కొనసాగిస్తూ త్యాగరాజ కీర్తనలలోని మరిన్నివిశేషాలను ప్రేక్షకులకు వివరించి రంజింపచేసారు. కలియుగంలో భక్తిమార్గాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను, ఆర్ష ధర్మ ఆచరణ ప్రాముఖ్యతను ఉదాహరణలతో ప్రవచించి భక్తులకు మార్గనిర్దేశం చేసారు.మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమానంతరం బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ వారిని సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, గోశాల ధర్మారెడ్డి కలసి సన్మానించారు.కర్రి ధర్మారెడ్డి (గోశాల) అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం రాష్ట్ర పామాయిల్ రైతుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు సత్తి రామారెడ్డి, మాలతి దంపతుల వితరణతో సభకు విచ్చేసిన అందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి రఘునాథరెడ్డి ,సమితి సభ్యులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ ఫణి కుమార్, బివివి రమణ, ఫణి కుమార్ ,కొవ్వూరి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, వెంకట మునీశ్వర్ రెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పాలి ఆంజనేయులు, సత్తి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.-

## క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రాంగణంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలోఎస్ ఐ.రామలింగేశ్వర రావు నేతృత్వంలో గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలలు నిర్వహించారు. ఆహ్లాదకర వాతావరణంలో సంప్రదాయం బద్ధంగా జరిగిన వాలీబాల్ పోటీల విజేతల బహుమతి ప్రదాననికి స్థానిక యం యల్ ఏ సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణిలకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు అందజేశారు.పోటీల్లో ప్రథమ విజేతగా ఏలేశ్వరం టీమ్ కు 10 వేలు, ద్వితీయ బహుమతి వాసు టీమ్ కు 7వేలు , తృతీయ బహుమతి హాస్టల్ బాయ్స్ టీమ్ కు 5 వేలు రూపాయలుతో పాటు మెమెంటోలు యం యల్ ఏ సత్యప్రభ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు.సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరావు చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. క్రీడాపోటీలను సజావుగా నిర్వహించిన పి ఈ టి లకు లకు టీ షర్ట్లు అందజేశారు. ఈ సందర్భంగా యం యల్ ఏ సత్యప్రభ మాట్లాడుతూ. తమకున్న బిజీ షెడ్యూల్‌తో పాటు క్రీడలపై దృష్టి సారించి నియోజకవర్గ వ్యాప్తంగా సాంప్రదాయ క్రీడలు చేపట్టిన పోలీస్ యంత్రాంగాని అభినందించారు. సి ఐ,ఎస్ ఐ ,లు మాట్లాడుతూ క్రీడలువలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు, సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కుటుంబ సభ్యులతో గడుపుతూసంక్రాంతి పండుగ జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత పేకాట, గుండాట, కోడిపందాలు, వంటి జూదాల జోలికి వెళ్ళకుండా ఉండాలనితెలిపారు. అటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సై రామలింగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి నాయకులు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి జ్యోతుల పెదబాబు, ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,బస్సా ప్రసాద్, పలివెల వెంకటేశ్వరావు, పలివెల శ్రీను, పెంటకోట శ్రీధర్,జోన్నాడ వీరబాబు, కర్రోతు గాంధీ,పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అపార్ స్టేటస్‌పై సమీక్ష

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఇఓ పిల్లి రమేష్**




**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలోని ఎంఇఓలు, హెచ్ఎంలతో అపార్ స్టేటస్‌పై సమీక్ష సమావేశం పెద్దాపురం పట్టణంలోని శ్రీప్రకాష్ స్కూల్ నందు డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పాల్గొని మాట్లాడుతూ అపార్ స్టేటస్, పిపిసి, టిఐఎస్, ఎఫ్ఎ1, ఎఫ్ఎ2, ఎస్ఎ1 మార్కులపై చర్చించి సమీక్షించడం జరిగింది. పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ రాజశేఖర్ పరీక్ష విధానంపై సమీక్షించారు. అలాగే డిసిఇబి సెక్రటరీ వెంకట్రావు పలు అంశాలపై వివరించారు. పదవ తరగతిలో ఎబిసిడి గ్రేడ్లు, పరీక్షలపై రివ్యూ, అలాగే అకడమిక్ ఇయర్ విద్యా విధానంపై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరి, పెద్దాపురం డివిజన్ పరిధిలోని ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి .అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గురువారం పెద్దాపురం మండలంలోని మర్లావ గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీష దేవిచే అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**రాజవొమ్మంగి,మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి భాస్కర్ శుక్రవారం రాజవొమ్మంగి మండలంలోని పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు స్థానిక టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి ముప్పన కేశవ్‌లు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు వట్టిగెడ్డ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన జనుమూరి రమణమ్మ గోశాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ఉదయం 11.30కు కిమ్మ లిగడ్డలో కిమ్మలి గడ్డ నుంచి ముర్లవాని వీధి వరకు తారు రోడ్డు పనులకు శంకుస్థాపనఅలానే మధ్యాహ్నం 2.00 గంటలకు లోదొడ్డి నుంచి కిండంగి రోడ్డును లోదొడ్డి గ్రామంలో" ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొనితొలితగా జడ్డంగి భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని ఎమ్మెల్యే దంపతులు దర్శించనున్నట్లు తెలిపారు. ప్రారంభో త్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన వాడపల్లి

**- ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఆర్‌జెసి సుబ్బారావు**







**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దేవాదాయ శాఖ అందుకు తగినట్లుగా ఏర్పాటు చేస్తుంది. భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుతోపాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసేలా పోలీస్, దేవాదాయశాఖకు చెందిన అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లును గురువారం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ సుబ్బారావు లు పరిశీలించారు. ఆలయ ఉపకమిషనర్ నల్లం సూర్య చక్రదరరావు ముక్కోటి ఏకాదశికి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసామని తెలిపారు.

## సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి

**- తెల్లవారు జామునే పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్ భావన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా గురువారం తెల్లవారు జామునే.. తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలోని గాంధీ పార్కు, రైతు బజార్, సుబ్బయ్య హోటల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణ గురించి ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్, ఇన్స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

## మోడరన్ ఏబీసీ స్కూలు సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న మంత్రి సుభాష్






**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక ముచిమిల్లి రోడ్డు నందు ఉన్న మోడరన్ ఎబిసి ప్రైమరీ స్కూల్ నందు గురువారం సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకూ క్రీడా పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ముఖ్యఅతిథి కార్మికశాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వినూత్న కార్యక్రమాల ద్వారా పట్టణలో మోడరన్ సంక్రాంతి శోభను ముందే తీసుకురావటం ఆనందకరమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడారు. సంక్రాంతి అంటే తెలుగు వారి సిరి సంపదలనిచ్చే సాంప్రదాయ పండుగని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతి నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ ఏబిసి స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో నమస్తే పథకంపై పలు సూచనలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నమస్తే పథకం క్రింద పురపాలక సంఘ పరిధిలో గల ప్రతీ సెప్టిక్ ట్యాంక్ మరియు భూగర్భ డ్రైనేజి వర్కర్లు తప్పనిసరిగా నమస్తే పథకంలో నమోదు చేసుకోవలసి ఉండగా, సూచనలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ సరైన అనుమతులు మరియు పర్యవేక్షణ లేకుండా భూగర్భ డ్రైనేజిలోకి ప్రవేశించడానికి శిక్షణ లేని నిపుణులు నియమించడం చట్టవిరుద్ధమని, అటువంటి కార్మికులను నియమించుకున్న వ్యక్తి / సంస్థపైన భారీగా జరీమానా మరియు జైలు శిక్ష విధించబడునని, కావున ప్రతీ సెప్టిక్ ట్యాంక్ మరియు భూగర్భ డ్రైనేజి వర్కర్లు తప్పనిసరిగా నమస్తే పథకంలో నమోదు కావాలని, దాని కొరకు పరిధిలో గల పురపాలక సంఘంను సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడం కొరకు 14420కు కాల్ చేయాలని సూచించారు. ప్రతీ సెప్టిక్ ట్యాంక్ మరియు భూగర్భ డ్రైనేజి వర్కర్లు సచివాలయంను సంప్రదించి నమస్తే పథకంలో జనవరి 1, 2025 నుండి పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9160853568 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన నరసింహ కాశ్యప్..



**ఆలమూరు, మేజర్ న్యూస్:** ఇటీవల మంగళగిరి లో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన కెప్టెన్ పెద్దింటి నరసింహ కాశ్యప్ జట్టు తృతీయ స్థానంలోగెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనగా తూర్పుగోదావరి జిల్లా జట్టు సత్తాచాటింది. ఈ జట్టు కోచ్‌గా తోట రవి ఉండగా కెప్టెన్‌గా నరసింహ కాశ్యప్ వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తాచాటి జాతి స్థాయి పోటీలకు ఎంపికైన నరసింహ కాశ్యప్‌ను పలువురు గ్రామస్తులు, అధికారులు, నాయకులు అభినందించారు.